నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం, 21 జనవరి, 2024 | పేజీలు - 4

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



వివరాలు 3లో

## గత ప్రభుత్వం గోడలు పేల్చారు - సిబ్బందిని మరిచారు

- ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని హంగులతో వైద్య సిబ్బంది ఉండేలా ప్రణాళికలు సిద్ధం
- నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు కొరకు సీఎం దృష్టికి తీసుకు వెళ్తా
- వెనుకబడిన ప్రాంతం అయినా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందేలా పకడ్బందీ చర్యలు...
- అచ్చంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి రూ.143 లక్షలతో శంకుస్థాపన
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర నరసింహ
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను సందర్శించిన మంత్రి
- ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన ప్రాంతాన్ని అండగా నిలబడాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

వివరాలు 2లో







## ఒక్క కొబ్బరికాయకు 70

కొనలేని పరిస్థితిలో భక్తులు

అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు.....?

వివరాలు 2లో



## విచ్చలవిడిగా.. మద్యం అమ్మకాలు

- రంగాపూర్ జాతరలో మద్యం ప్రియుల జేబులు గుల్లవుతున్న వైనం...
- అక్రమంగా మద్యం అమ్మకాలు ఎక్సైజ్ అధికారులకు కనపడడం లేదా....
- క్వాటర్, బీరు బాటిల్లపై రూ. 40-50 పెంపు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు.?

అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాల్లో మద్యం జోరు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. జాతరలో ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మద్యం ప్రియులు సహ కుటుంబ సమేతంగా జాతరకు విచ్చేసిన అక్కడ మద్యం సేవించేందుకు వెళ్లిన మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. జాతరలో ఎమ్మార్పీ ధరల కంటే ఒక్కో క్వార్టర్, బీర్ బాటిల్లపై రూ.40 -50 అధికంగా మద్యం వ్యాపారులు సొమ్ము చేస్తూ దండుకుంటున్నారు.

2లో

*ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 20:*

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 20:**
అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాల్లో మద్యం జోరు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. జాతరలో ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మద్యం ప్రియులు సహ కుటుంబ సమేతంగా జాతరకు విచ్చేసిన అక్కడ మద్యం సేవించేందుకు వెళ్లిన మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. జాతరలో ఎమ్మార్పీ ధరల కంటే ఒక్కో క్వార్టర్, బీర్ బాటిల్లపై రూ.40 -50 అధికంగా మద్యం వ్యాపారులు సొమ్ము చేస్తూ దండుకుంటున్నారు. రంగాపురం జాతరలో ప్రతి కిరాణం షాపులతో పాటు జాతరలో మటన్, చికెన్ మార్కెట్ దగ్గర స్వయంగా పెద్దపెద్ద టెంట్లు వేసి బహటంగా కాటన్ల కొద్ది వైన్ షాపులో ఉన్నటువంటి విలువైన క్వార్టర్ బాటిల్లను అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ అక్రమ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఎక్కడ చూసినా మద్యం జాతర పురుషులు మద్యం ఏరులై పారుతుంది. మద్యం సేవించి రహదారుల వెంట కింద పడి దర్శనమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నప్పటికి ఎక్సైజ్ శాఖ అధికారులు చూస్తూ ఊరుకోవడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు మారుమూల గ్రామాలలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తే వారిపై చట్టపరంగా క్రిమినల్ కేసులు పెట్టి జైలకు పంపిస్తున్నారని కొంతమంది ఆరోపిస్తున్నారు. వందల మంది జాతరలో చూస్తుండగానే బహాటంగా ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించి మద్యం ప్రియుల జేబులు కుల్లా చేస్తూ అక్రమ వ్యాపారస్తులు రాజ్యమేలుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్ షాపులకు తలపించేలా ఒక్కొక్క షాపులలో లక్షల రూపాయల విలువచేసి మద్యం దర్శనమిస్తుంది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు మద్యం అమ్మకాలు కొనసాగుతుంటే వారికి కనపడడం లేదా అంటున్నారు. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేపడుతుంటే అధికారులు చూస్తూ చూడకుండా ఉండడం వెనక ఈ ఎక్సైజ్ శాఖ అధికారులకు కనపడట్లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం చేసుకుంటే తప్పులేదు కానీ తమ ఇష్టానుసారంగా ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక రేట్లు నిర్ణయించుకొని జాతరకు వచ్చే వారి మద్యం ప్రియుల జేబుల గుల్ల చేయడం సరైన పద్ధతి కాదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు రంగాపురం జాతరలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను అరికట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

**విచ్చలవిడిగా కల్తీ కల్లు అమ్మకాలు....**

ఎలాంటి అనుమతులు లేకుండా కల్తీ కల్లు అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఒక్కో కల్లు బాటిల్ కు రూ.40 వెచ్చించి కల్లు ప్రియుల నుండి డబ్బులు కాజేస్తున్నారని విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏమైనా ట్లు.....? అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్న వారిపై కొరడా రులీపించకుండా మౌన ప్రదర్శన చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే రంగాపూర్ జాతరలో తమ ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మద్యం విక్రయించి మద్యం ప్రియుల జేబులో చిల్లి గవ్వ లేకుండా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు, జాతరకు వచ్చిన వారు కోరుతున్నారు.

# గత ప్రభుత్వం గోడలు పేల్చారు - సిబ్బందిని మరిచారు

- ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని హంగులతో వైద్య సిబ్బంది ఉండేలా ప్రణాళికలు సిద్ధం
- నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు కొరకు సీఎం దృష్టికి తీసుకు వెళ్తా
- వెనుకబడిన ప్రాంతం అయినా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందేలా పకడ్బందీ చర్యలు...
- అచ్చంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి రూ.143 లక్షలతో శంకుస్థాపన
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర నరసింహా
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను సందర్శించిన మంత్రి
- ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన ప్రాంతాన్ని అండగా నిలబడాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 20:**
గత ప్రభుత్వం గోడలు పేల్చారు వైద్య సిబ్బందిని నింపడంలో విఫలం అయ్యారని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర నరసింహ అన్నారు. శనివారం మంత్రి రాజనర్సింహ నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో నిర్మించిన ఏరియా హాస్పిటల్ ను స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి అకస్మికంగా సందర్శించారు. ఏరియా హాస్పిటల్ లో ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, డయాలసిస్ వార్డు లను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్లు వైద్య సిబ్బంది లతో మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ విజ్ఞప్తి మేరకు ఏరియా హాస్పిటల్ లో 10 ఐసీయూ బెడ్ ల ఏర్పాటు, తగినంత సిబ్బంది నియామకం, ఆస్పత్రి మౌలిక సదుపాయాల కల్పన కోసం సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... అచ్చంపేట నియోజకవర్గం లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని వారికి వైద్య విద్య ఆరోగ్యపరంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందన్నారు. ఉందా పడకల ఆసుపత్రిలో అన్ని వార్డులకు సంబంధించిన వైద్యులను నియమించి అందుకు సంబంధించిన సిబ్బందిని నియామకం చేపడతామని అన్నారు. వైద్యపరంగా సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఇక ముందర ఉండదని ఈ ప్రాంత ప్రజలు 100 పడకల ఆసుపత్రిలో అన్ని మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి కి ఘనసన్మానం పలికారు. క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు మంత్రకి శాలువులతో పుష్పకృత్యాలు అందించి పలువురిని కలిశారు. అనంతరం, అచ్చంపేట మున్సిపాలిటీ పట్టణ పరిధి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి రూ.143 లక్షలతో శంకుస్థాపన చేశారు. పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని రంగపూర్ లో ఉన్న ప్రముఖ దర్గా హజ్రత్ సయ్యద్ నిరంజన్ షావలి దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తధానంతరం జిల్లా వైద్య విధాన పరిషత్ సూపర్నెంట్ డాక్టర్ రాజేందర్ ద్వారా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్, స్థానిక డాక్టర్లు శంకర్ నాయక్, తార సింగులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్క కొబ్బరికాయకు రూ.70

- కొనలేని పరిస్థితిలో భక్తులు
- అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు.....?



**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ జనవరి 19:**
రంగాపూర్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఒక్క కొబ్బరికాయ 70 రూపాయలు అమ్మడంతో భక్తులు చేసేది ఏమీ లేక స్వామివారికి దండం పెట్టుకొని వెళ్లిపోతున్నారు. నిబంధనల ప్రకారం ఒక్కో కొబ్బరికాయ రూ. 50 రూపాయలు అమ్మవలసి ఉండగా దళారుల చేతులు మారడం పట్ల తమ ఇష్టానుసారంగా వేలంలో పాట దక్కించుకున్న వారు రూ. 50 అమ్మ వలసి ఉండగా, అందుకు భిన్నంగా రూ. 70 కి అమ్ముతూ భక్తుల జేబులను కుల్ల చేయడానికి కంకణం కట్టుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమించి ఇష్టం వచ్చినట్లు కొబ్బరికాయలు రంగాపురం జాతరలో అమ్మడంపై పలువురు ఘాటుగా విమర్శిస్తున్నారు. ఇట్టి విషయంపై భక్తులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన మా దృష్టికి ఇంతవరకు రాలేదని డొంక తిరుగుడు సమాధానం చెబుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సెక్రెటరీ విష్ణు కు తెలిసిన పెట్టి దళారులు అమ్మేమ్యాలకు తలకి భక్తుల బాధలు మర్చిపోయారని దర్గా దగ్గరికి వచ్చిన భక్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ సెక్రెటరీ తో పాటు సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే తమ ఇష్టానుసారంగా కొబ్బరికాయలు ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుని అనతి కాలంలో ధనికులు అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల నుండి కొబ్బరికాయకు ఎక్కడలేని విధంగా ధరలు పెట్టి అమ్మడం సిగ్గుచేటుగా లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ జనవరి 20:**
శ్రీశైలం ఉత్తర ముఖ ద్వారం గా పిలువబడుతున్న శ్రీ శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు పోతుగంటి రాములు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి రావడంతో ఆలయ కమిటీ ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ శనివారం మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. వేదమంత్రోత్సవాల నడుమ మంత్రి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15వ తేదీ నుండి ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతుండడం వల్ల శనివారం భక్తులతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారి గడపగుడిలో మంత్రి పూజలు చేసిన అనంతరం అక్కడే సేద తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరయ్య శాస్త్రి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- పాలకుర్తి ఎమ్మెల్యే

**మామిడాల యశస్విని రెడ్డి**



**తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 20:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్ టీయూ నూతన సంవత్సర డైరీలు, క్యాలండర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగంలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు తనకు మద్దతుగా నిలిచారని, న్యాయాన్ని గెలిపించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉపాధ్యాయులను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని గుర్తు చేశారు.సంఘ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని విషయాలు సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.సీపీఎస్ రద్దు కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలల్లో సౌకర్యాల కల్పన విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటానని, పాఠశాలల సమస్యల పరిష్కారం విషయంలో ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు అందు బాటులో ఉంటానన్నారు. గెజిటెడ్ హెచ్ఎం వేణు మాధవ రెడ్డి, నాయకులు చీకటి వెంకన్న, దుబ్బాక శ్రీధర్ రెడ్డి, భూసాని సోమన్న,కొల్లూరు అశోక్, వజినెపల్లి రమేష్ ,రేణుకాదేవి, కొండం వసుంధర, శ్రీనివాసా చార్యులు,నాగయ్య, వెంకటేశ్వర్లు, రఘు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి రాజనర్సింహ






**అచ్చంపేట నియోజకవర్గం(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**
**ఆర్ భరత్ జనవరి 20**

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి సమస్యలపై వినతి పత్రము అందజేయడం జరిగినది. అందులో భాగంగా గిరిజన శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేయాలని తెలియజేయడం జరిగినది అదేవిధంగా జూనియర్ కళాశాలలో లెక్చలర్గా అవకాశం కల్పించాలని చేయడం జరిగినది మరియు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరడమైనది. నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి కల్వకుర్తి,అచ్చంపేట , మన్ననూర్ లో ఉన్నటువంటి మూడు ఆశ్రమ పాఠశాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేయాలని తెలియజేస్తూ అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో సబ్జెక్టు వారీగా పోస్టులు మంజూరు చేసి వాటిని భర్తీ చేయాలని కోరడమైనది. మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు గిరిజన హాస్టల్స్ లో ఏఎన్ఎం మరియు జిఎన్ఎం కాంట్రాక్టు పద్ధతిలో నియమించి గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలను సేవలు అందించే విధంగా తోడ్పడాలని కోరడమైనది. నల్లమల్ల గిరిజన ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలో గిరిజన విద్యార్థుల కోసం క్రీడా పాఠశాలను మంజూరు చేసి గిరిజన విద్యార్థులకు క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని కోరడమైనది. మరియు సి ఆర్ టి ఉపాధ్యాయులకు పెండింగ్లో వేతనాలు ఇచ్చి ప్రతి నెల నెల వేతనాలు వచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరడమైనది. మహిళా సి ఆర్ టి ప్రసూతి సెలవులు ఇచ్చే విధంగా అధికారులను ఆదేశించాలని కోరడమైనది. మరియు హాస్టల్స్ మరియు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల యొక్క పెండింగ్ విత్తనాలు ఇచ్చి మరియు వారికి నెల నెల జీతాలు వచ్చే విధంగా చేయాలని మరియు సమాన పనికి సమాన వేతనాలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎమ్ . బయన్న రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. తిరుపతయ్య , కె . చంద్రశేఖర్ మరియు ,ఇ .రామ్ లాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బి. రామ్ లాల్ జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్.నరేష్, కె .పర్వతాలు, ఎమ్.రాజేష్ కె . ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సి వి కే కప్ ఆల్ ఇండియా టోర్నమెంట్ జెండా ఆవిష్కరణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**
**ఆర్ భరత్ జనవరి 20**

అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం లో ఈనెల 21న జరగనున్న సివికే కప్ ఆల్ ఇండియా టవర్నమెంట్ యొక్క సీవీకే కప్ జెండాను ఆవిష్కరించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సివికే కప్ ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను పరిశీలించి నువ్వు సూచనలు ఇవ్వడం జరిగినది. ఏ విధంగా ఇలాంటి ఆలోచన ఏ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మేనేజ్మెంట్ కటకం రఘును సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌరీ శంకర్, వెంకటేశ్వర్లు, వటవర్లపల్లి సర్పంచ్ శత్రు నాయక్, ఏ ఆర్ యాదవ్, బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేరె శీను, కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ పవన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు బోనకల్ మండల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 20:** ఆదివారం 33 కెవి బోనకల్ ఫీడర్ లైన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన బోనకల్, జానకీపురం ,మోటమర్రి,సబ్స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని.విద్యుత్ శాఖ ఏఈ డి.ఉమమహేశ్వరరావు ఓ ప్రకనలో తెలియజేశారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

# ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు సదస్సు

- గ్రామీణ మహిళా సంఘాలకు 42 లక్షల ఆధునిక వ్యవసాయ పనిముట్ల పంపిణీ
- ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రజనీకాంత్





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)**
**చారకొండ వెంకటేష్ జనవరి 20:**

ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతు మెగా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళా సంఘాలకు 42 లక్షల ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది ఐసిఐసి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రజనీకాంత్ అన్నారు. ఈ రైతు సదస్సుకు మన్ననూరు, తుర్కపల్లి, అమ్రాబాద్, జంగం రెడ్డిపల్లి, బికే తిరుమలాపురం, కుమ్మరోనిపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల నుండి మహిళా సంఘాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్ మాట్లాడుతూ....... వ్యవసాయంలో రైతులు వేసుకున్నటువంటి పంట పొలాలలో రైతుల యొక్క ఖర్చులను తగ్గించి ఆదాయ మార్గాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇలా సంఘాలకు ఆధునిక వ్యవసాయ పరికరాలు అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఇచ్చిన పనిముట్ల ద్వారా మహిళా సంఘాలు ఆదాయ స్వావలంబన సాధిస్తూ, ఇట్టి పరికరాలు సమయానికి రైతులకు ఉపయోగపడాలని ఆయన వివరించారు. మహిళా సంఘాల వారు ప్రతి ఒక్కరు ఆధునిక వ్యవసాయ పనిముట్లు సక్రమంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల ఎంపీపీ శ్రీనివాసులు, ఎండిఓ శ్రీనివాసు, గ్రామ సర్పంచ్ శారద, ఏ డి ఏ చంద్రశేఖర్, ఎంపీఓ వెంకటయ్య, ఎంపీడీవో రామ్మోహన్, ఏఓ సందీప్, భార్గవి, రైతు సంఘం సీఈవో నారాయణ, ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారులు శ్రీ కనకరాజు, లింగస్వామి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్స్ పెర్మల నందిని, స్వాతి, గంధం అంతయ్య, లింగేశ్వర, తిరుపతయ్య, ఆంజనేయులు, చరణ్, కృష్ణ గంగాలతో పాటు వివిధ గ్రామాల రైతులు, మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పనికి తగిన వేతనాలు ఇవ్వాలి





- వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన ఆశా వర్కర్లు
- ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనము 18 వేల రూపాయలు ఇవ్వాలి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 20**
అచ్చంపేట.తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనము 18 వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న డిసెంబర్ నెల పారితోషికాలు చెల్లించాలంటూ తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే రజిత మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లకు డిసెంబర్ నెల నేటికీ ప్రభుత్వము చెల్లించలేదు ప్రజలందరూ నిర్వహించుకునే సంక్రాంతి పెద్ద పండుగ సందర్భంగా పారితోషికాలు చెల్లిస్తారని ఎదురు చూశాము కానీ నేటికీ డిసెంబర్ నెల పారితోషికాలు చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రతి నెల 5వ తారీఖు లోపు పారితోషికాలు చెల్లించింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లకు పారితోషికాలు ఆలస్యంగా చెల్లిస్తున్నారు రెండవ తేదీన వేయాల్సిన పారితోషకాలు నెల చివర్లో వేస్తున్నారు కొన్ని సందర్భాలలో నెల దాటిపోయిన పారితోషికాలు చెల్లించడం లేదు దీనివలన ఆశా వర్కర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు ప్రతినెలా మొదటి వారంలో చెల్లించాల్సిన పిల్లల ఫీజులు కుటుంబ అవసరాల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇక పండుగల సందర్భంగా అయితే అప్పు చేసి మరీ పండుగలు జరుపుకునే పరిస్థితికి ఆశా వర్కర్లు నెట్టబడుతున్నారు ప్రభుత్వము స్పందించి ఇప్పటికైనా ఆశా వర్కర్లకు పారితోషికాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఆర్డిఓ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేసిన ఆశా వర్కర్స్**

అచ్చంపేట ఆర్డిఓ ఆఫీసులో ఆర్ ఐ రాములు గూడ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు చంద్రకళ రాజ్యలక్ష్మి కమల భాగ్యమ్మ రజిత బుజ్జమ్మ కల్పన వెంకటమ్మ లక్ష్మి పారిజాత లక్ష్మి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సానియా మీర్జాకు షోయబ్ షాక్

- మూడో పెళ్లి చేసుకున్న క్రికెటర్
- నటి సనా జావేద్‌తో నిఖా



**నేటి ఫోకస్ న్యూస్, లాహోర్,జనవరి20:** పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్ భార్య సానియా మీర్జాకు షాక్ ఇచ్చాడు. తన భార్య టీమిండియా టెన్నిస్ క్రీడాకారిణీ సానియా మీర్జాతో దూరంగా ఉంటోన్న అతను మరోసారి పెళ్లి పీటలెక్కాడు. పాకిస్తాన్‌కే చెందిన ప్రముఖ నటి సనా జావేద్‌తో కలిసి శనివారం నిఖా చేసుకున్నాడు. గత కొంత కాలంగా వీరిద్దరూ రిలేషన్ షిప్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సానియాతో షోయబ్ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం జరిగింది. అయితే వీటిపై ఎవరూ అధికారికంగా స్పందించిన దాఖలాలు లేవు. కానీ సడెన్‌గా మరోసారి పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చాడు షోయబ్. ఇందుకు సంబంధించిన ఫొటోలను షోయబ్ నే ట్విట్టర్ లో షేర్ చేసుకోవడం గమనార్హం. సానియాతో విడాకుల ప్రచారం సాగుతుండగానే షోయబ్, సనాల పెళ్లి ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సానియా, షోయబ్‌లది కూడా ప్రేమ వివాహం. ఇద్దరూ 2010లో హైదరాబాద్‌లో ముస్లిం సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకున్నారు, ఆ తర్వాత పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో వలీమా వేడుక చేసుకున్నారు. మాలిక్, సానియా మీర్జాలకు 2018లో ఇజాన్ అనే కుమారుడు జన్మించాడు. సానియా మీర్జా తన కుమారుడితో దుబాయ్ లో ఉండిపోతే, షోయబ్ మాలిక్ మాత్రం ఎక్కువగా పాకిస్తాన్‌లోనే ఉంటున్నాడు. ఇటీవల కుమారుడి బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నప్పటికీ పలకరించుకున్న దాఖలాలు కూడా లేవు. తమ బంధంపై బయట ఏనాడు మాట్లాడని సానియా, షోయబ్ సోషల్ మీడియాలో మాత్రం క్రిప్టిక్ పోస్టులు షేర్ చేస్తూ ఉన్నారు. రెండు రోజుల క్రితం కూడా 'పెళ్లి కష్టం.. విడాకులు ఇంకా కష్టం' అంటూ సానియా పోస్ట్ షేర్ చేసింది. దీంతో వీరి విడాకుల వార్తలు మళ్లీ గుప్పుమన్నాయి. ఇప్పుడు ఏకంగా మరో పెళ్లి చేసుకుని షోయబ్ షాక్ ఇచ్చాడు. కాగా ఇది షోయబ్ మాలిక్‌కి ఇది మూడో పెళ్లి అని తెలుస్తోంది. సానియాతో వివాహానికి ముందు, మాలిక్ అయేషా సిద్ధిఖీ అనే అమ్మాయిని వివాహం చేసుకున్నట్లు ప్రచారం ఉంది. మరోవైపు సనా జావేద్ కు ఇది రెండవ వివాహం. సనా జావేద్ గతంలో పాకిస్థానీ సింగర్ ఒమర్ జస్వాల్‌తో రిలేషన్‌షిప్‌లో ఉంది. పెళ్లి కూడా చేసుకుందని తెలుస్తోంది. తన పెళ్లి ఫొటోలను ఇన్ స్టాలో పోస్ట్ చేయటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ అల్లా మమ్మల్ని జంటగా సృష్టించారు అని కామెంట్ చేశాడు. షోయబ్ మాలిక్ పెళ్లి ఫొటోలు బయటకు రావటంతో.. సానియా మీర్జాతో విడాకులు అనేది కన్ఫామ్ అయినట్లే.. కొన్ని రోజుల క్రితం విడాకుల అంశంపై సానియా కామెంట్లు చేయటం చూస్తుంటే.. అప్పటికే వీరి విడాకులు అయిపోయినట్లు.. ఇప్పుడు షోయబ్ కొత్త పెళ్లితో నిర్ధారణ అవుతుంది. షోయబ్ మాలిక్ వయస్సు 41 ఏళ్లు.. సానియా వయస్సు 35 ఏళ్లు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం





**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్, భూమిని రఘుపతి:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 18/1/2024 గురువారం ఎంఈఓ ఆఫీస్ కు ఆనుకొని ఉన్న కూరగాయల రేకుల షెడ్డులో ఒక గుర్తు తెలియని వ్యక్తి యొక్క మృతదేహము అతని వయసు సుమారు 65 సంవత్సరాలు ఎత్తు 5.5 లైట్ ఎరుపు రంగు గల నైట్ ప్యాంటు బూడిద కలర్ చుక్క ధరించి గడ్డము మీసాలు తల వెంట్రుకలు పెద్దగా పెరిగి పిచ్చివాడి లాగా ఉండి ఎడమ కాలు పాదములో గాయమై పురుగులు పట్టి కుడికాలు పాదము ఉబ్బి నడుము బిరుదు భాగంలో పుండు అయ్యి శవము పక్కన దుప్పట్లు ఉండగా మృతుడు గత కొన్ని నెలల నుండి సదాశిపేట పట్టణంలో రోడ్డు వెంబడి ఉన్నటువంటి హొటల్లు నందు అడుక్కొని తింటూ ఎక్కడంటే అక్కడ పడుకుంటూ ఉండేవాడని గత కొన్ని రోజులుగా ఆరోగ్యము బాగోలేక కాళు ఉబ్బగా వాటికి బట్టలు చుట్టుకొని అటూ ఇటూ తిరిగినట్లుగా అతడు అనాథ అని గత కొన్ని నెలల నుండి పట్టణములు పిచ్చివాడిలాగా బిక్షాటన చేసి అడుక్కుంటూ ఎక్కడంటే అక్కడి పండుకొని అనారోగ్యము పాలై చనిపోయినట్లుగా చేయుచున్నది ఇట్టి విషయంలో పులి రాకేష్ తండ్రి ప్రభుదాస్ వృత్తి సదాశిపేట పట్టణంలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు యందు గవర్నమెంట్ టీచర్ ఇంటి నెంబర్ 7-31 చందూరు గ్రామము మండలము నల్గొండ జిల్లా ప్రస్తుతము సిద్దాపూర్ కాలనీ గారి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది ఈ యొక్క శవము మన సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంచడమైనది ఈ యొక్క వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టిన యెడల సదాశిపేట పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు.